manachourasta

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 01 | సంచిక : 244 | సోమవారం | 17.03.2025



## అది.. కాళేశ్వరం కాదు..

# కూలేశ్వరం!

- కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిండు
- ఆయన చిట్టా విప్పుతా.. అసలు సినిమా ముందుంది
- స్టేషన్‌ఘన్‌పూర్ సభలో సీఎం రేవంత్ రెడ్డి

'ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల పాలు చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుంది. ఆయన కట్టింది కాళేశ్వరం ప్రాజెక్టు కాదు.. కూలేశ్వరం.. కేసీఆర్ గురించి చెప్పాలంటే చాలా ఉంది. ఇది ఇంటర్వెల్ మాత్రమే.. అసలు సినిమా అసెంబ్లీలో చూపిస్తా..' అంటూ సీఎం రేవంత్ రెడ్డి కేసీఆర్‌పై నిప్పులు చెరిగారు. 'ప్రాజెక్టులపై పిల్ల కాకి హరీశ్‌రావు ఏదేదో మాట్లాడుతున్నాడు.. కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టులు ఎన్నో.. బీఆర్ఎస్ కట్టినవి ఎన్నో తేల్చుకుందాం.. దమ్ముంటే కేసీఆర్ చర్చకు రావాలి' అని సీఎం సవాల్ విసిరారు.

- మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి

2 లో



General News



# అది.. కాళేశ్వరం కాదు.. కూలేశ్వరం..!

- కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిండు
- ఆయన చిట్టా విప్పుతా.. అసలు సినిమా ముందుంది
- స్టేషన్‌ఘన్‌పూర్ సభలో సీఎం రేవంత్ రెడ్డి

**మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి :** 'ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల పాలు చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుంది. ఆయన కట్టింది కాళేశ్వరం ప్రాజెక్టు కాదు.. కూలేశ్వరం.. కేసీఆర్ గురించి చెప్పాలంటే చాలా ఉంది. ఇది ఇంటర్వెల్ మాత్రమే.. అసలు సినిమా అసెంబ్లీలో చూపిస్తా..' అంటూ సీఎం రేవంత్ రెడ్డి కేసీఆర్‌పై నిప్పులు చెరిగారు. 'ప్రాజెక్టులపై పిల్లకాకి హరీశ్‌రావు ఏదేదో మాట్లాడుతున్నాడు.. కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టులు ఎన్నో.. బీఆర్ఎస్ కట్టినవి ఎన్నో తేల్చుకుందాం.. దమ్ముంటే కేసీఆర్ చర్చకు రావాలి' అని సీఎం సవాల్ విసిరారు. జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్‌లో రూ.800 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు సీఎం వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. మహిళా స్వయం శక్తి సంఘాలకు ఎలక్ట్రికల్ బస్సులను అప్పగించారు. అనంతరం ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఓరుగల్లు రాణి రుద్రమదేవి, సమ్మక్క సారలమ్మ వంటి యోధులు పాలించిన గడ్డ అన్నారు. తెలంగాణ ఉద్యమానికి పురిటిగడ్డ వరంగల్ అని కొనియాడారు. ఈ ప్రాంతం అంటే తనకు ప్రత్యేక అభిమానం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మామునూరు ఎయిర్‌పోర్టు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రస్తుతం రూ.800 కోట్లతో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్నామని చెప్పారు.

## అప్పులున్నా.. అభివృద్ధి..

మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను రూ.8 లక్షల అప్పుల రాష్ట్రంగా మార్చించి కేసీఆర్ అని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. ధనిక రాష్ట్రాన్ని కేసీఆర్ దివాళా తీయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన చేసిన



అప్పులకు తాము ప్రతినెలా వడ్డీలు కడుతున్నామన్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా ప్రజలు ఇచ్చిన హామీలను మాత్రం తాము తూచా తప్పకుండా అమలు చేస్తున్నామని సీఎం చెప్పారు. 200 యూనిట్ల ఉచిత కరెంటు ఇస్తున్నామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో 25 లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్ల రుణామాఫీలు చేశామని వివరించారు. ఒక్క ఏడాదిలోనే 55 వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు.

## హైదరాబాద్‌కు దీటుగా వరంగల్..

హైదరాబాద్‌తో పోటీ పడేలా వరంగల్‌ను అభివృద్ధి చేస్తానని సీఎం హామీ ఇచ్చారు. ఇప్పటికే వరంగల్ అభివృద్ధికి రూ.6,500 కోట్లు ఇచ్చామన్నారు. ఎంపీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం మామునూరు ఎయిర్ పోర్టు, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, వరంగల్‌కు ఔటర్ రింగురోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తీసుకొచ్చామన్నారు.

## మచ్చలేని నాయకుడు 'కడియం'

స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మచ్చలేని నాయకుడని సీఎం కొనియాడారు. ఆయన తన కోసం ఎలాంటి పైరవీలు చేయరని, ప్రజల కోసం మాత్రం నా వద్దకు వస్తారని పేర్కొన్నారు. అందుకే తమ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ఆయనను తానే స్వయంగా కాంగ్రెస్‌లోకి ఆహ్వానించినట్టు రేవంత్ రెడ్డి తెలిపారు. ఆయనకు అందరూ సహకరించాలన్నారు. అందరి సహాలు తీసుకుంటూ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు తాను ముందుకు వెళ్తానని సీఎం పేర్కొన్నారు. సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, కొండా సురేఖ, ఎంపీలు కడియం కావ్య, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, యశస్విని రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, జనగామ కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, అడిషనల్ కలెక్టర్లు పింకేశ్‌కుమార్, రోహిత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.













Local News



# చేర్యాల ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తాం..

## భువనగిరి ఎంపీ చామల

**చేర్యాల, మన చౌరాస్తా :** చేర్యాల ప్రజల ఆకాంక్ష అయిన రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోసం కృషి చేస్తానని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం చేర్యాలకు వచ్చిన ఎంపీ చామలకు చేర్యాల రెవెన్యూ డివిజన్ జేఏసీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్వాతంత్రం కంటే ముందు ఉమ్మడి నల్గొండ జిల్లాతో పాటు స్వాతంత్రం తర్వాత ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎంతో పోరాట చరిత్ర, ఘనమైన, సామాజిక, రాజకీయ నేపథ్యం కలిగి తాలూకా కేంద్రంగా, సమితి కేంద్రంగా, నియోజకవర్గ కేంద్రంగా వెలుగు వెలిగిన చేర్యాల ప్రాంతం గత బీఆర్ఎస్ పాలనలో నూతన జిల్లాల ఏర్పాటు తర్వాత సగ ప్రాంతం జనగామ జిల్లాలో, సగ భాగం సిద్దిపేట జిల్లాలో కలిపారని వివరించారు. ఈ నేపథ్యంలో తమ అస్తిత్వం కోసమే పోరాటం చేయవలసిన దీన పరిస్థితి ఏర్పడిందని జేఏసీ చైర్మన్ డాక్టర్ పరమేశ్వర్ వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ చేర్యాల రెవెన్యూ డివిజన్ అంశంపై తనకు స్పష్టమైన అవగాహన కలిగి ఉన్నదని, గత ఎన్నికల సందర్భంలో తాను రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చానని గుర్తు చేశారు. ఈ విషయాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు శక్తి వంచన లేకుండా కృషి చేసి చేర్యాల ప్రాంత ప్రజల ఆకాంక్షను నెరవేర్చే బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జేఏసీ ప్రతినిధులు మాజీ జడ్పీటీసీ కొమ్ము నర్సింగ రావు, అందె అశోక్, అందే బీరయ్య, సనవాల ప్రసాద్, బుట్టి సత్యనారాయణ, పాకాల ఇసాక్, పిల్లి చంద్రం, పాల లక్ష్మీ నారాయణ, రామడుగు బాలరాజు, అందె నాని బాబు, గద్దల మహేందర్, ఆది శ్రీనివాస్, ఈరి భూమయ్య, ఎండి జహురుద్దీన్, కొండపాక బిక్షపతి, ఉడుముల బాల్ రెడ్డి, బండి శ్రీనివాస్, అందె బాబు, ఎండి ఖాజా, తదితరులు పాల్గొన్నారు.

### కొమ్మూరిని పరామర్శించిన చామల

**మద్దూరు, మన చౌరాస్తా:** జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి తల్లి కొమ్మూరి సత్తమ్మ ఇటీవల మరణించిన విషయం తెలిందే.. ఆదివారం భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మద్దూరు మండలం నర్సాయపల్లిలో కొమ్మూరి స్వగృహంలో కలిసి పరామర్శించారు. ఆయన వెంట సిద్దిపేట డీసీసీ అధ్యక్షుడు నర్సిరెడ్డి, మద్దూరు మాజీ జెడ్పిటిసి గిరికొండల్ రెడ్డి, నాయకులు కొమ్ము రవి, ఆది శ్రీనివాస్, కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ జీవన్ రెడ్డి, అందె నాని, చెరుకు రమణారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ పాల లక్ష్మీనారాయణ ఉన్నారు.



# అక్రమ అరెస్టులు ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం

**బచ్చన్నపేట, మన చౌరాస్తా:** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రానికి సీఎం రేవంత్ రెడ్డి వస్తున్న సందర్భంగా పోలీసులు అర్ధరాత్రి అక్రమంగా అరెస్ట్ చేయడం సరికాదని ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా అధ్యక్షుడు పైస రాజశేఖర్ మాదిగ అన్నారు. ఫామ్ హౌస్ పాలన పోయి పోలీసు నిర్బంధ పాలన వచ్చిందన్నారు. అక్రమ అరెస్టులు చేయడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం అన్నారు. అరెస్ట్ అయిన వారిలో వీఆర్ఏ జేఏసీ జిల్లా నాయకులు చెప్యాల మహేష్ మాదిగ, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి దండుగుల మురళి వడ్డెర, సీపీఎం నాయకులు ఎడబోయిన రవీందర్ రెడ్డి ఉన్నారు.

### అక్రమ అరెస్టులను ఖండించండి

ప్రతిపక్షాలు, ప్రజాసంఘాల నాయకుల అక్రమ అరెస్టులను ప్రతి ఒక్కరూ ఖండించాలని సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి అన్నారు. ఆదివారం జనగామ జిల్లాకు సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు వస్తున్న సందర్భంగా అర్ధరాత్రి రెండు గంటల నుంచి ప్రతిపక్ష నాయకులను అక్రమంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ లో నిర్బంధించారన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తి లేదన్నారు. అరెస్టులతో తమ పోరాటాన్ని ఆపలేరన్నారు.






# కొమ్మూరికి పల్లా పరామర్శ

**మద్దూరు, మన చౌరాస్తా :** జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాతృమూర్తి కొమ్మూరి సత్తమ్మ మరణం వారి కుటుంబానికి తీరని లోటని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని ఆయన స్వగృహంలో ఎమ్మెల్యే పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, మద్దూరు మాజీ ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.



# మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం


**మన చౌరస్తా, బచ్చన్నపేట :** బచ్చనపేట మండల కేంద్రంలో కొద్ది రోజుల కింద నీటి సంపులో పడి మరణించిన నిరుపేద కుటుంబానికి చెందిన బాల చారి కుటుంబానికి, అలాగే ఇటీవల మరణించిన కర్రె వజ్రమ్మ కుటుంబానికి రూ.5 వేల చొప్పున కాంగ్రెస్ నేత జంగిటి విద్యనాథ్ ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో బచ్చన్నపేట టౌన్ అధ్యక్షుడు కోడూరి మహాత్మాచారి, ప్రధాన కార్యదర్శి కర్రె నరేష్, నాయకులు జంపయ్యా,దాచేపల్లి రాజయ్య, గుర్రం బాలరాజు, గంధమల్ల కిష్టయ్య, భాస్కర్, రవి, చింతల కరుణాకర్ పాల్గొన్నారు.



# పుస్తె మట్టెల అందజేత

**బచ్చనపేట, మన చౌరస్తా :** బచ్చన్నపేట మండల కేంద్రంలోని ఇందిరానగర్ లో కొన్నె ఎల్లమ్మ, కిష్టయ్య కూతురు వివాహానికి వాస్విక్ ఫౌండేషన్ సభ్యులు పుస్తె మట్టెలు అందజేశారు. వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్, వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి ఆర్థికంగా వెనుకబడిన కొన్నె కిష్టయ్య పరిస్థితిని తెలుసుకొని తమవంతు సహాయంగా పుస్తె మట్టలు ఫౌండేషన్ సభ్యుడు ఆముదాల భూపాల్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ వడ్డెపల్లి మల్లారెడ్డి, గంధమల్ల నరేందర్, వినోద్ రవీందర్ రెడ్డి, పిల్లి ఆంజనేయులు, జంపయ్య, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.





## వివాహ వేడుకల్లో ఎర్రబెల్లి సందడి

**పాలకుర్తి, మన చౌరాస్తా :** మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పలు ఆదివారం పలు వేడుకల్లో పాల్గొని సందడి చేశారు. వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలు వివాహాలకు హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించారు. పర్వతగిరి, వర్ధన్నపేట, పాలకుర్తి, దేవరుప్పుల, తొర్రూరు, రాయపర్తి, పెద్దవంగర మండలాల్లో పర్యటించారు. వధూవరులకు సంతోషకరమైన వైవాహిక జీవితం కోరుతూ.. వారి భవిష్యత్తు ఉజ్వలంగా సుఖ సంతోషాలతో ఉండాలని దీవించారు.

## కాంగ్రెస్ నాయకుడి జన్మదిన వేడుకలు




**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షుడు జ్యోతి భాస్కర్ పుట్టిన రోజు వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, జనగామ మండల అధ్యక్షుడు లింగాల నర్సిరెడ్డి, యశ్వంతాపూర్ మాజీ ఎంపీటీసీ బాలరాజు, జనగామ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రకాశ్, అరవింద్ కాంగ్రెస్ నాయకులు గుర్రపు బాలరాజు, దత్రపు నరేష్ కుమార్, వేముల వెంకట్ గౌడ్, గంగరబోయిన శ్రీను, దిడిగ రమేష్, చిలుముల విజయభాస్కర్, కొక్కలకొండ బాబు, గంగరబోయిన మహేందర్, దేవరకొండ రమేష్ పాల్గొన్నారు.



## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**జనగామ టౌన్, మన చౌరాస్తా :** జనగామ పట్టణంలోని ఇవాన్ డగ్లస్ హైస్కూల్కు చెందిన 2005 – 06 బ్యాచ్కు చెందిన పదో తరగతి విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. దాదాపు రెండు దశాబ్దాల తరువాత వారంతా ఆదివారం మళ్లీ కలుసుకున్నారు. తాము చదువుకున్న పాఠశాలలోనే పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించి అప్పటి తమ గురువును ఘనంగా సన్మానించారు. పాఠశాల రోజులను నెమరువేసుకుని ఆనందంగా గడిపారు.


'మన చౌరాస్తా' తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తి స్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'మన చౌరాస్తా' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9676400812